# 1

# దేవుడు, ఆరాధనకు కేంద్రమైయున్నాడు

దేవుడు మన ఆరాధనకు కేంద్రమైయుండాలి (మత్తయి 4:10). మన కార్యకలాపాలు, మతపరమైన ప్రోగ్రాములు, మన భక్తికార్యాలు అవసరమైనప్పటికీ, మన ఆరాధనకు కేంద్రమైయున్న దేవునికి బదులుగా నిలిచేవి కావు.

దేవుని గూర్చి ఎరిగిన స్థితి ఆరాధనకు ఆధారమై ఉండాలని John E. Burkhart రాశాడు:

> బాధ్యతగల ఆరాధన దేవుని *గుర్తిస్తుంది*. మనలను అధిగమించిన వాస్తవం ఉందనే గౌరవించు భావనలో అది ఉద్భవిస్తుంది; దేవుడు ఎవరైయున్నాడో ఆ సహజ బుద్ధి కుశలతయందు అది ఎదుగుతూ; దాని శిఖరాగ్రమందు, దేవుని కృపామహిమైశ్వర్యాన్ని అనుభవించుటయందు వ్యాపించి పొర్లిపారుతుంది. అది ఎంతగా జరుగుతుందంటే, ఒక్కోసారి, స్తుతి యొక్క పలుకు పూర్తిగా తట్టుకొని ఒకనిపైనుండి ఒకనిమీద పడుతూ, ప్రకటన 7:12లో అన్నట్టు, "ఆమేన్! యుగయుగములవరకు దేవునికి స్తోత్రమును, మహిమయు, జ్ఞానమును, కృతజ్ఞతాస్తుతియు, ఘనతయు, శక్తియు, బలమును కలుగును గాకని చెప్పుచు దేవునికి నమస్కారము చేసిరి; ఆమేన్."[1]

దేవుని మన ఆరాధనకు కేంద్రంగా చేయడానికి, దేవుని మనం అర్థం చేసికోవలసి ఉంటుంది. ఆయన ఎవరో, ఏమి చేస్తున్నారో ఎరుగకుండ మనమాయనను ఎలా ఆరాధించగలం? తెలియబడని దేవునికంటూ ఏథెన్సువారు ఒక విగ్రహాన్ని ఆరాధిస్తున్నట్టు పౌలు వారికి తెలిపాడు. వారు ఎరుగక ఆరాధిస్తున్నారు ఎందుకంటె నిజ దేవుని వారు ఎరుగలేదు. ఆరాధనకు ఆయనను ఎరగడం అవసరం.

## దేవుని ఎరుగుట

దేవుని ఎరగడంలోని ప్రాముఖ్యతను బైబిలు నొక్కి చెప్తుతోంది. ఆయనతో మనకు అవసరమైన సంబంధానికినీ, ఆయనచే అంగీకరింపబడడానికినీ యిది తప్పనిసరియై ఉంది.

> యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, "జ్ఞాని తన జ్ఞానమునుబట్టియు శూరుడు తన శౌర్యమునుబట్టియు అతిశయింపకూడదు, ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింపకూడదు. అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింపవలెననగా, భూమిమీద కృపచూపుచు నీతిన్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని

గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటనుబట్టియే అతిశయింపవలెను; అట్టివాటిలో నేనానందించువాడనని" యెహోవా సెలవిచ్చుచున్నాడు (యిర్మీయా 9:23, 24).

> "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, ... ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17:3ఎ).

ప్రభువైన యేసు మరల వచ్చునప్పుడు "దేవునినెరుగనివారికి ... ప్రతిదండన చేస్తారు" (2 థెస్సలొనీకయులకు 1:8ఎ).

**ఆటంకపరిచేదేమి?**

దేవుని ఎరగడంలో కొన్ని సంగతులు అడ్డుపడవచ్చు. అందులో ధనం (మార్కు 4:19), దేవుడు సృజించినవాటిపై అనారోగ్యకరమైన యిష్టత (రోమా 1:25), దుష్క్రియలు (కొలొస్సయులకు 1:21), సొత్తుచే సొంతం చేయబడడం (దురాశ; కొలొస్సయులకు 3:5), శరీరాశలను నెరవేర్చుకొనడం (2 తిమోతి 3:2), యితరులను విగ్రహాలుగా మార్చుకొనడం, యితరులతో సత్ సంబంధాలు లేకపోవడం (1 పేతురు 3:7 చూడు), వృత్తి సంబంధమైన డిమాండ్స్, మానవ కల్పనాశక్తి, నూతనమైనవాటిని కనిపెట్టడం అనేవి చేర్చబడతాయి. దేవునికంటె ఏదియు మనకు గొప్పది (పెద్దది) కాకూడదు. ఏ వ్యక్తియైనా, సొత్తయినా దేవునికంటె సన్నిహితమైయుంటే, దేవునినుండి మనలను దూరం చేయవచ్చు. ఒక కన్ను మూసికొని ఒక నాణ్యాన్ని మరో కంటికి సమీపంగా ఉంచుకొంటే సూర్యుడు సహితం మరుగుచేయబడతాడు. బహు ప్రియమైనదేదైనా దేవుని ఆరాధించ డానికి అడ్డుపడవచ్చు. ఎందుకంటె మన ఏకాగ్రతకును, ఆరాధనకును దేవుని స్థానంలో అది వచ్చి నిలుస్తుంది.

**ఏది సహాయపడుతుంది?**

దేవుని ఎరగడంలోను ఆయనకు మనం చేసే ఆరాధనకు ఆటంకం కలిగించేవాటిని తొలగించడం చాలదు. దేవుని ఎరగడంలో గల అనుకూల అంచలను కూడా మనం చేపట్టాలి. ఈ క్రిందివాటి ద్వారా మనం ఆయనను ఎరుగవచ్చు.

1. ఆయన సృష్టి. దేవుని నిత్య శక్తి, దేవత్వం ఆయన సృష్టి మూలంగా బయలుపరచ బడుతుంది. అత్యల్ప జీవులనుండి రాత్రి ఆకాశాన్ని అలంకరించే మహా గొప్ప నక్షత్రరాసుల నుండి ప్రదర్శనం యివ్వబడుతుంది. "ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి ..." (రోమా 1:20). "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది" (కీర్తనలు 19:1). తాను సృజించినవాటిలో బయలుపరచబడిన దేవుని మహిమ మనుష్యుడు కనిపెట్టినవాటిచుట్టు కట్టబడిన వలయంచేత ప్రస్తుత లోకం కొన్నిసార్లు చుట్టబడుతుంది.

మానవ సామర్థ్యాన్ని చాటే చిత్ర కళావస్తువులు, సాంకేతికములు, ఎలక్ట్రానిక్స్ మరియు యితరమైనవాటిచేత మనం ఎక్కువగా ఆకర్షింపబడ్డాం. ఉల్లాసము,

క్రీడారంగము, వ్యాపారము అనేవాటిలో అధిగమించినవారిని మనం విగ్రహాలుగా మార్చుకొంటాం. దేవునికి మాత్రమే చెల్లించవలసిన ఘనతను విజ్ఞానశాస్త్రంలోను, ఔషధంలోను ముందంజవేసిన మనుష్యులకు యివ్వ నడిపింపబడ్డాం. దేవుని చేతి పనులకు బదులు మానవ పనులు బహు తరచుగా మనలను ఆకట్టుకొంటున్నాయి. దేవుని మహత్తర కార్యాలకు ఏ మానవ సాధనలు సాటి కానేరవు.

2. *లేఖనాలు.* ఆయన బహుముఖ స్వభావ లక్షణాలను, వ్యక్తులకు, కుటుంబాలతో, గోత్రాలతో, జనాంగాలతో, మరియు లోకంతో ఆయన కలిగియున్న పరస్పర సంబంధాలను దేవుని వాక్యం బయలుపరచుతోంది. మానవుల విషయాలలోను, తన మహా విశ్వంలోను దేవుని కదలికలను గూర్చి ఆదినుండి అంతంవరకు బైబిలు తెలుపుతోంది. సృష్టికర్తయగు దేవునితో అది ఆరంభించి సర్వసృష్టికి లయకర్తయైన దేవునితో అది అంతమౌతుంది. దేవుని శక్తితోగాని, వ్యక్తిగతమైన ఆయన లక్షణాలతో గాని నరుడు చేయగలిగిందేదియు సాటి కానేరదు. ఆయన ప్రేమ, కృప, కనికరములు పోలికకు ఎంతో అధిగమించినవైయున్నాయి. లోకంలోని చెరుపు చేయు, భంగపరచు దుష్టత్వాన్ని ద్వేషించడంలో అలాగే ఆయన సాటిలేనివాడైయున్నాడు.

3. *భక్తిగల జీవితాలు.* క్రీస్తు తనయందు జీవిస్తున్నట్టు పౌలు చెప్పాడు (గలతీయులకు 2:20). తాను క్రీస్తును పోలి నడుచుకొన్నట్టు మనం తన్నుపోలి నడుచుకోవాలని అతడు వ్రాశాడు (1 కొరింథీయులకు 11:1). పౌలువైపు చూడడంవలన, తనయందు నివసిస్తున్న క్రీస్తును క్రైస్తవులు చూడగలరు. బైబిలులోని గొప్ప ప్రజల జీవితాల్లో మనం దేవుని చూడగలుగుతాం. అలాగే, నేటి మన ప్రపంచంలోని దైవభక్తిగల జనులయందు మన మాయనను చూడగలం.

4. *నైతిక, ఆత్మ సంబంధమైన సూత్రాలు.* దేవుడు మనకు అనుగ్రహించిన నైతిక, ఆత్మ సంబంధమైన సూత్రాలలో ఆయన స్వభావం మనకు బయలుపరచబడుతుంది. ఉత్తమమైన, మెచ్చుకొనదగిన ఈ లక్షణాలను అనుకరించినట్టయితే, సమాజాలు గొప్పవి ఔతాయి. సంతోషము, సమాధానము, మరియు క్రమము లోకానికి తెస్తాయి. దేవుని నీతి, నైతిక మంచితనములను గూర్చిన గ్రహింపు ఆయనను ఘనపరచేలా నడిపిస్తాయి. కీర్తన రచయిత యిలా అన్నాడు, “యెహోవా న్యాయము విధించువాడని నేను ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను సర్వోన్నతుడైన యెహోవా నామమును కీర్తించెదను” (కీర్తనలు 7:17). దేవుని స్వభావానికి అనుకూలమైన సూత్రాలు లేని సమాజంలో జీవించేవారు అవినీతిపరులై, అరాజకత్వంగలవారై, క్రూరమైనవారై, మృగతుల్యులై, అనాగరికులై ఉంటారు.

5. *ఆయన కటాక్షపు భద్రత.* తన సృష్టి యొక్క కటాక్షపు భద్రతయందు కనిపిస్తాడు. “అయినను ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును, ఫలవంతములైన రుతువులను దయచేయుచు, ఆహారమునను గ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలు చేయుటచేత తన్నుగూర్చి సాక్ష్యము లేకుండ చేయలేదని బిగ్గరగా చెప్పిరి” (అపొస్తలుల కార్యములు 14:17).

ప్రయోజనకరమైన కార్యముల యొక్క రుజువును దేవుడు తన సృష్టికి ప్రసాదించాడు. జీవితపు ప్రతి రమ్యమైన విషయం ఆయన భద్రతను ప్రకటిస్తుంది. ఆయన సృజించిన భూమి చూడటానికి అందమైన దృశ్యాలను, వినటానికి రమ్యమైన శబ్దాలను, రుచించటానికి రుచికరమైన పదార్థాలను, కనుగొనటానికి ప్రయోజనకరమైన వస్తువులను, చేయటానికి ఉల్లాసకరమైన కార్యకలాపాలను ప్రసాదించాడు. హృదయానందకరమైన అనేక దీవెనలను సంతోషముగాను ప్రయోజనకరముగాను జీవితాన్ని అనుభవించటానికి ఆయన లోకము ప్రసాదిస్తుంది. అందరికిని, ప్రత్యేకించి ఆయనను ప్రేమించి సేవించేవారికిని (రోమా 8:28), తన మంచితనాన్ని, దయను ఆయన కనుపరచుతాడు (మత్తయి 5:45; రోమా 2:4).

ఆయన ఎట్టివాడైయున్నాడో వ్యక్తిగతంగా అనుభవించడానికి దేవునిచే మనం ఆహ్వానింపబడ్డాం. ఆయనను ఆశ్రయించినవారి అవసరతలకు దేవుని ప్రత్యుత్తరాన్ని దావీదు వర్ణించాడు. ఆయన కాపుదలయు, కటాక్షమును నేర్చుకొనడానికి దేవుని పరీక్షించుడని అతడు వారికి బుద్ధి చెప్పాడు:

> నేను యెహోవాయొద్ద విచారణ చేయగా ఆయన నాకుత్తరమిచ్చెను,
> నాకు కలిగిన భయములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను.
> వారు ఆయనతట్టు చూడగా వారికి వెలుగు కలిగెను
> వారి ముఖములెన్నడును లజ్జింపకపోవును.
> ఈ దీనుడు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించెను,
> అతని శ్రమలన్నిటిలోనుండి అతని రక్షించెను.
> యెహోవాయందు భయభక్తులు గలవారి చుట్టు,
> ఆయనదూత కావలియుండి వారిని రక్షించును.
>
> యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి;
> ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు! (కీర్తనలు 34:4-8).

ఆయనయందు నమ్మికయుంచి తన చిత్తము చేయ వెదకువారికి దేవుడు ఆశాభంగము కానియ్యడు. యథార్థముగా ప్రవర్తించువారికి ఆయన యే మేలు ఆపు చేయడు (కీర్తనలు 84:11, 12).

6. *విధేయత.* దేవుని చిత్తం జరిగించుట ద్వారా, ఆయన స్వభావ లక్షణాలను మనం నేర్చుకొంటాం. మనం జీవించవలసిన విధానానికి మాదిరిగా ఆయన తన్ను కనుపరచుకున్నాడు (1 పేతురు 1:16). అతని జీవిత విధానంలో పాలుపొందుటచేత మనం మరో వ్యక్తిని అర్థం చేసికొన్నట్టే, ఆయన చిత్తానికి విధేయతతో లోబడడంవలనను, ఆయన స్వభావాన్ని ధరించుకొనడంవలనను దేవుని మనం అర్థం చేసికోగలం. దేవునికి లోబడనివారు ఆయనను ఎరుగరు (1 యోహాను 2:3-5), ఆయనను ఎరుగలేరు.

7. *యేసు.* యేసు ద్వారా దేవుడు తన్నుతాను సంపూర్ణంగా బయలుపరచుకున్నాడు (యోహాను 1:18). ఆయన లేకుండ దేవుని ప్రేమను, కనికరమును, కృపను, మంచితనాన్ని మనం అర్థం చేసికోలేం. క్రీస్తు రక్తంవలనైన క్రొత్త నిబంధన ద్వారా (మత్తయి 26:28), దేవుని కనికరము తెలియపరచబడింది. క్రొత్త నిబంధన క్రిందనున్న

వారిని గూర్చి యిర్మీయా యిలా ప్రవచించాడు: "వారిలో చిన్నలు మొదలుకొని పెద్దలవరకు అందరును నన్ను తెలిసికొందురు. నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను ..." (యిర్మీయా 31:34; హెబ్రీయులకు 8:12ఎ చూడు). క్రీస్తు మరణము ద్వారా ఆయన సాధ్యపరచిన కనికరముగల విమోచనలో ఆయన స్వభావాన్ని చూచునట్టు చేయడం ద్వారా క్రొత్త నిబంధన క్రిందనున్నవారిని దేవుని ఎరిగేలా చేస్తుంది. తన సంపూర్ణ స్వభావం ద్వారా యేసు దేవుని యొక్క గంభీరమైన శీలం యొక్క క్షణిక దర్శనాన్ని ప్రసాదించారు.

దేవుని ఎరుగుటవలన, ఆయనతో ఈ గొప్ప, భీకరమైన, అద్భుతమైన సంబంధం కలిగియుండడాన్ని నేర్చుకోగలం. మనం ఎరుగని, గ్రహించలేని వ్యక్తిని గౌరవించడం, ఘనపరచడం మనకు తెలియదు. దేవునికి చేయు మన ఆరాధన విషయంలోను యిది సత్యమైయుంటుంది! ఆయనను మనం ఎరుగకుంటే, ఆయనను ఎలా ఆరాధించాలో కూడ మనం ఎరుగలేం.

## ఆయన ఏమైయున్నాడో దానికి దేవుని ఆరాధించాలి

ఆయనను ఆరాధింప వెదకినప్పుడు, దేవుని స్వభావంలోని కొన్ని లక్షణాలను గ్రహించడం ప్రాముఖ్యమైయుంటుంది. ఆయన శీలాన్ని మనం గ్రహించినట్టయితే, ఆయన స్వభావము, గొప్పతనముచేత భక్తిపూర్వకమైన భయం కలిగియుంటాం. ఈ హేతువుచేత, ఆయనను మనం ఆరాధింపగోరతాం.

1. ఆయన ఆత్మ (యోహాను 4:23, 24), భౌతిక పదార్థ నిర్మాణము లేనివాడై యున్నాడు. ఆయన మానవ నేత్రాలకు అగోచరుడు (కొలొస్సయులకు 1:15; 1 తిమోతి 6:16). మనం దేవునికి చేసే ఆరాధనలో, భౌతిక కాయము గలవాడైయున్నట్టు మనమాయనను దృష్టించకూడదు.

ఆత్మ సంబంధమైన భావంలో, అదృశ్యుడైనవానిని చూస్తాం. ఆయనను మనం తాకనేరకపోయినా, ఆయనను చూడకపోయినా, లేక వినకపోయినా, ఆత్మ సంబంధంగా దేవుని ప్రసన్నతను మనం గ్రహించగలం. ప్రాక్టికల్‌గా మాట్లాడాలంటే, ఆయన చేసిన కార్యాల్లో మనమాయనను చూడగలం (రోమా 1:20), సృష్టింపబడిన ఈ మహా విశ్వంలోను, మానవుల విషయాల్లోను జరుగుతున్న ఆయన కదలికలను మనం అర్థం చేసికోగలం.

2. ఆయన సృష్టికర్త, ఉనికిలోనున్న జీవులన్నిటికి పైగా ఆయన నిత్య శక్తిగలవాడు (రోమా 1:20). ఆయన అందరికి పైగానున్నవాడు (ఎఫెసీయులకు 4:6). ఆలాటి మహత్తరమైన శక్తి భయంకరమైనది. మహా విశ్వం ఎంత విశాలమయ్యిందో దానిలో ఉన్న శక్తి ఎంతదో ఆలోచించి చూడు. దేవునితో పోల్చితే, ఆయన సృష్టి శక్తిహీనమైనది గనుక ఆయన మీద ఆధారపడేదైయుంది. దేవుని సృష్టిని మనం తిలకించినప్పుడు, ఆయన గొప్పతనాన్ని మనం గ్రహించగలం. దేవునితో మనం పోటీ పడలేం. ఎందుకంటె సమస్తాన్ని సృష్టించిన ఆ మహామహునితో మన శక్తిని (బలాన్ని) పోల్చినప్పుడు అది ఏమియు లేనిదైయుంటుంది (1 కొరింధీయులకు 1:25బి). ఆయన గొప్పతనాన్నిబట్టి

మనము ఎరిగిన దేనికంటెను, కలిగియున్న ప్రతిదానికంటెను ఆయన అత్యధికమైన గౌరవమునకు పాత్రుడు. సృష్టిని ఆరాధించడానికి బదులు మన సృష్టికర్తగా ఆయనను మనము ఆరాధించి సేవింపవలెను (రోమా 1:25).

3. *ఆయన అత్యధికమైన మేధాశక్తిగలవాడు,* అది ఆయన సృష్టియందు బయలుపరచబడింది. పౌలు ఈ పోలికను చూచాడు: "... దేవుని వెఱ్ఱితనము మనుష్య జ్ఞానముకంటె జ్ఞానముగలది" (1 కొరింథీయులకు 1:25ఎ). అనేక సమాజాలలో అధికమైన మేధస్సు గలవాడు హెచ్చుగా గౌరవింపబడతాడు. దేవుడు తన అనంతమైన జ్ఞానమును, తెలివిని బట్టి బహుగా అభినందించబడాలి. ఆయన జ్ఞానము మానవ జాతి యొక్క జ్ఞానమంతటికంటెను మిన్నయైయుంది.

4. *ఆయన సర్వజ్ఞుడు.* దేవుడు మనలను సంపూర్ణముగా ఎరుగునని దేవుని యొక్క లక్షణాన్ని గూర్చి వ్రాయటంలో దావీదు దీనిని వ్యక్తపరచాడు. మనమెక్కడ ఉన్నా మన ఆలోచనలను ఆయన ఎల్లప్పుడు ఎరిగినవాడైయుంటాడు (కీర్తనలు 139:1–12). ఆయనను ఆరాధించుటలో అత్యంత బలహీనమైన మన ప్రయాసలను ఆయన ఎరుగ గలడని మనము నిశ్చయముగా తెలిసికొనవచ్చు. ఆయన దృష్టినుండి తప్పించుకొన గలిగినదేదియు లేదు (హెబ్రీయులకు 4:13). జనులు కొన్నిసార్లు మనలను అలక్ష్యం చేస్తారు. వారిని ఘనపర్చడానికి మనం వెదకుతున్నప్పుడు సహితం యిలా జరుగుతుంది. దేవుని ఆరాధన వ్యర్థంగా పోదు. ఆయన మన భౌతిక చర్యలను చూడడం, వినడం మాత్రమే కాదు, ప్రతి ఆరాధకుని హృదయంలో ఏముందో ఆయన ఎరుగగలడు, గ్రహించగలడు.

5. *ఆయన ప్రతి చోట ఉంటాడు.* "యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా, 'నాకు కనబడకుండ రహస్య స్థలములలో దాగగలవాడెవడైనకలడా?' 'నేను భూమ్యాకాశముల యందంతటనున్నవాడను కానా?' యిదే యెహోవా వాక్కు" (యిర్మీయా 23:24). మనం ఒంటరిగానున్న లేక పెద్ద లేక చిన్న సమాజపు కూడికలోనున్నా, మనమెక్కడున్నా దేవుని ఆరాధించవచ్చునని ఈ లక్షణము సూచించుచున్నది. "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యను ఉందునని చెప్పెను" (మత్తయి 18:20).

దేవుడు ఆత్మయై ఉన్నందున, ఒకే సమయంలో ఆయన ప్రసన్నత ప్రతి చోట ఉండే అవకాశముంది. ఈ లక్షణాన్ని బట్టి ఆయన సమస్తమును ఎరుగువాడైయుంటాడు. మన జీవితాల్లో ప్రతి నిమిషం ఆయన మనతో ఉంటాడు. అంతేగాదు మనం ఆరాధించే టప్పుడు కూడ ఉంటాడు.

6. *ఆయన ప్రేమ, పరిశుద్ధత, మంచితనము, నీతి, దయ మరియు కృపగలవాడై ఉంటాడు.* ప్రతి గొప్ప వ్యక్తిగతమైన లక్షణము ఆయన శీలాన్ని వర్ణించడానికి ఉపయోగించుకోవచ్చు. ఆయన నీతిని ప్రేమించి దుర్నీతిని ద్వేషిస్తాడు (హెబ్రీయులకు 1:9). మన అభినందనకు ఆయన లక్షణాలు పాత్రమైయుంటాయ్. మనము దేవుని మీద ఆధారపడి శ్రేష్ఠమైన ఈవులకొరకు కనిపెట్టవచ్చు (యాకోబు 1:17). ఆయన

ఉండినట్టుగానే ఎల్లవేళలా ఉంటాడు; ఆయన తన స్వభావములో మార్పులేనివాడై ఉంటాడు (మలాకీ 3:6).

ఆయన మంచితనము ప్రేమాకనికరములు, మనము పాత్రులము కానప్పుడు సైతం, మన పట్ల వ్యక్తపరచబడ్డాయి. ఈ దీవెనలు ఆయనను ఆరాధించుటలో కృతజ్ఞతలు చెల్లించుటకు మనకు మనస్సు పుట్టించాలి.

> కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి
> కీర్తనలు పాడుచు ఆయన ఆవరణములలో ప్రవేశించుడి.
> ఆయనను స్తుతించుడి ఆయన నామమును ఘనపరచుడి.
> యెహోవా దయాళుడు;
> ఆయన కృప నిత్యముండును
> ఆయన సత్యము తరతరములుండును
> (కీర్తనలు 100:4, 5; 106:1; 107:1; 118:1, 29లను కూడా చూడు).

7. *ఆయన కోపము, ద్వేషము, అసహ్యము, అయిష్టత, మరియు ఉగ్రతగల దేవుడైయున్నాడు.* ఆయన సంపూర్ణ పరిశుద్ధుడై ఉన్నందున, అపరిశుద్ధమైనదంతయు ఆయనకు అసహ్యమై ఉంటుంది. మంచిదేదో దాన్ని ప్రేమిస్తాడు, చెడ్డదాన్ని ఆయన ద్వేషిస్తాడు (హెబ్రీయులకు 1:9). దుష్టులనుగాని, వారి ఆరాధనను గాని ఆయన అంగీకరించడు. ఆరాధనలో మనం ఉపయోగించినదంత ఆయనకు అంగీకారం కాకపోవచ్చు గనుక, విధానంలోను (పద్ధతిలోను), విషయములోను మన ఆరాధన ఆయన చిత్తానికి సరిపోయినదిగా ఉండునట్లు మనం జాగ్రత్తపడాలి.

అభినందించ గల ప్రతి మంచి లక్షణము, సద్గుణము ఆయన కలిగియున్నాడు. ఆయన తప్ప ఆయనవంటివాడు ఎవరును లేరు (యెషయా 46:9). ఆయన పరిశుద్ధులలో అతి పరిశుద్ధుడు, గొప్పవారికి అత్యంత గొప్పవాడు, అపారమైనదానికి అత్యంత అపారమైనవాడు. ఆయన అందరికి పైనను అందరిలోను ఉన్నవాడు (ఎఫెసీయులకు 4:6).

మనము దేవుని ఎరిగినట్టయితే మనం ఒప్పింపబడతాం, భయభక్తులతో ఉంటాం. ఆయన గొప్పతనం పట్ల అబ్బురపడతాం. మనం దేవుని ఎక్కువగా ఎరుగ నేర్చినకొలది అంత ఎక్కువ అధికంగా ఆరాధనతోను, ఆశ్చర్యముతోను, ఆయనను పూజించుటతోను మనం నింపబడతాం.

## ఆయన చేసిన దానికి దేవుని ఆరాధించుట

ఆయన ఏమైయున్నాడో అనేదాన్నిబట్టి ఆయనను ఆరాధించుట మాత్రమే కాకుండ, ఆయన ఏమి చేసాడు, చేస్తున్నాడు, చేయనైయున్నాడు అనేదానికి కూడ మనం ఆయనను ఆరాధించాలి. దేవుని ఈ కార్యములకు మన గుర్తింపు కృతజ్ఞతలోను, ఆరాధనలోను మన అభినందన వ్యక్తపరచునట్లు ఉద్దేశం కలిగించబడాలి.

ఆయనను స్తుతించుటకు దేవుని కార్యములు హేతువైయున్నట్టు దావీదు కనుగొన్నాడు. కీర్తన 106లో అతడిలా వ్రాశాడు,

యెహోవాను స్తుతించుడి!
యెహోవా దయాళుడు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి;
ఆయన కృప నిత్యముండును.
యెహోవా పరాక్రమ కార్యములను ఎవడు వర్ణింపగలడు?
ఆయన కీర్తియంతటిని ఎవడు ప్రకటింపగలడు?
(1, 2 వచనాలు).

ఈ పరిచయము వెంట ఇశ్రాయేలును కాపాడుటలోను, వారి తిరుగుబాటును బట్టి వారిని ఆయన రక్షించుటలోను దేవుని స్తుతి పాత్రమైన కార్యములను దావీదు లెక్కించాడు:

అయినను వారి రోదనము తనకు వినబడగా
వారికి కలిగిన శ్రమను ఆయన చూచెను;
వారిని తలంచుకొని ఆయన తన నిబంధనను
జ్ఞాపకము చేసికొనెను,
తన కృపాబాహుళ్యమునుబట్టి
వారిని కరుణించెను (44, 45 వచనాలు).

ఇశ్రాయేలు పట్ల దేవుని వైఖరిని ఆలోచించినదానికి ప్రతిఫలముగా దావీదు ఈ తీర్మానానికి వచ్చాడు:

ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా
యుగములన్నిటను స్తుతినొందును గాక
ప్రజలందరు – "ఆమేన్" అందురు గాక.
యెహోవాను స్తుతించుడి! (48 వ.).

## సంగ్రహం

దేవునిపై దృష్టి నిలుపుట ఆరాధనంతటికి ఆధారమైయుంది; ఎందుకంటే, ఇది లేకుండ దేవుడు ఆరాధింపబడడు. ఆత్మ సంబంధమైన కార్య కలాపాలు, మానవ ప్రవేశము, క్రమమైన కార్యక్రమాలు, మరియు సరియైన ఉద్దేశాలు ఆరాధనలో అవసరమైన మూల వస్తువులై ఉంటాయి, కాని యిది ఆరాధనకు కేంద్రమై ఉండకూడదు. దేవుడు మాత్రమే ఆ స్థానాన్ని ఆక్రమించాలి.

దేవుని ఆరాధించుటలో సరియైన ఉద్దేశము, స్వభావము అనేవాటిని పెంచుకొనుటకు గాను తన స్వభావ పరిపూర్ణతలో మనము దేవుని ఎరుగవలసియుంటాం. ఆయనను ఎరుగుట ద్వారా మాత్రమే ఆయనను గౌరవించడం, సరిగా స్తుతించడం, ఆయన మహా ఘనతను, గొప్పతనాన్ని పూజించడం మనం నేర్చుకోగలం.

సూచన

[1]John E. Burkhart, *Worship* (Philadelphia: Westminster Press, 1982), 29-30.